# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దు
- మరోసారి ఆశీర్వదించండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్
- భీమదేవరపల్లి మండలంలో ప్రచారం



నినాదాలు చేస్తున్న కార్యకర్తలు, ప్రజలు (ఇన్‌సెట్‌లో గెలుపు సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే సతీశ్ కుమార్)

భీమదేవరపల్లి, నవంబర్ 2 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొప్పూరు, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్యాపూర్, వంగర, రంగయ్యపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతిఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. తెలంగాణ రాకముందు గ్రామాలు ఎలా ఉన్నాయో, ఎటువంటి బాధలు పడ్డామో మీకు తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రం సిద్ధించాక పల్లెలన్నీ ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

### సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
### -మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ సీఎంగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతానికి తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేశానని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయ మాటలతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడ సీఎంగా కేసీఆర్, ఇక్కడ ఎమ్మెల్యేగా మూడోసారి సతీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి, సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లోని 4వ వార్డులో మ్యానిఫెస్టోను అందజేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## కేసీఆర్ సర్కారును ఆశీర్వదించాలి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్ సర్కారును ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని నాలుగో వార్డులో గురువారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారును మూడోసారి గెలిపించాలన్నారు. వెనకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్జీతో గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో నాయకుల ప్రచారం



చౌడుతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ గిరిజన నాయకులు

అక్కన్నపేట, నవంబర్ 2 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రంనాయక్, బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ తిరుపతి నాయక్, రాజునాయక్ కోరారు. గురువారం చౌడుతండా, బోదర్‌వాగుతండా, మంజ్యాతండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల నాటి గిరిజనుల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. ఎమ్మెల్యే సతీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల కరపత్రాలు అందజేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సతీశ్ మూడోసారి గెలువాలని పూజలు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్యా కృష్ణనాయక్, జవహర్‌లాల్‌నాయక్, మోహన్‌నాయక్, శ్రీను నాయక్, రాజునాయక్, నర్సింహనాయక్, సుమన్, వీరభద్రనాయక్, రవి, నవీన్, జంగునాయక్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పోతారం(ఎస్)లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 2 : మండలంలోని పోతారం (ఎస్), బంజేరుపల్లి గ్రామాల్లో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్, సీసీ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు ఎల్లయ్య, శ్రీలత, వీవో అధ్యక్షులు మౌనిక, రమ, దీపిక, వీవోఏలు కనుకతార, పుల్లె లక్ష్మి, మమత, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు

హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట/కోహెడ, నవంబర్ 2 : హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిల్ల, కూచనపల్లి, అక్కన్నపేట మండలంలోని కుందనవానిపల్లి, గండిపల్లి, రామవరం, గౌరవెల్లి గ్రామాల్లో గురువారం పోలీసులు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏసీపీ వాసాల సతీశ్ మాట్లాడుతూ ప్రజలందరూ స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. కోహెడ మండలంలో కేంద్ర, రాష్ట్ర బలగాలు కవాతు నిర్వహించాయి. హుస్నాబాద్ సీఐ కిరణ్, కోహెడ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో శనిగరం, తంగళ్లపల్లి, నకిరెకొమ్ముల, పరివేద గ్రామాల్లో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర బలగాలు, సీఐ కిరణ్, ఎస్సైలు మహేశ్, వివేక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన విశ్వబ్రాహ్మణులు

సిద్దిపేట టౌన్, నవంబర్ 2 : విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హైదరాబాద్ నాగోల్ శుభం గార్డెన్‌లో తలపెట్టిన మహాజన సింహగర్జనకు సిద్దిపేట నుంచి పెద్దఎత్తున విశ్వబ్రాహ్మణులు గురువారం తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయన్న గారి శ్రీనివాసచారి, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు బండోజు కుమారస్వామి, దుర్గాచారి, రాములు, లక్ష్మణ్, కృష్ణమోహన్, సత్యనారాయణ, ప్రభాకర్, నరసింహచారి, వేణు, కుమారస్వామి, రమేశ్‌చారి, శ్రీనివాస్ చారి, రవి, మహేశ్‌చారి, నరేశ్, బైరయ్య పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి



హుస్నాబాద్ ఐవోసీ భవనంలో అధికారులతో మాట్లాడుతున్న ఏసీపీ సతీశ్

హుస్నాబాద్, నవంబర్ 2 : హుస్నాబాద్‌లోని ఐవోసీ భవనంలో గల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం నుంచి నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలవుతున్నందున అందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఏసీపీ వాసాల సతీశ్ తెలిపారు. గురువారం ఐవోసీ భవనాన్ని సందర్శించి ఎన్నికల అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు జరుగుతుందని, నామినేషన్ల దాఖలు సమయంలో ఎన్నికల నియమావళిని అభ్యర్థులు పాటించాలన్నారు. ఐవోసీ భవనానికి 100మీటర్ల దూరం వరకు 144సెక్షన్ విధించినట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురు మొత్తం ఐదుగురిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ ఎర్రల కిరణ్, ఎస్సై తోట మహేశ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల తనిఖీ

బెజ్జంకి, నవంబర్ 2 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శ్యామ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి, పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కేవైసీఎస్ మహాసభను విజయవంతం చేయండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 2 : కురుమ యువచైతన్య సమితి నాలుగో మహాసభను విజయవంతం చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు సూరు అయిలయ్య పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సంఘం నాలుగో వార్షికోత్సవ మహాసభ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 8న జనగామ జిల్లాకేంద్రంలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభకు కురుమలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు ఎగ్గిడి అయిలయ్య, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కోట ఆశోక్, కురుమ సంఘం నాయకులు వీర్ల లింగయ్య, మ్యాకల ఓదెయ్య, వట్టె మల్లేశ్, చెంచు సంపత్, చెంచు బీరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల వితరణ

అక్కన్నపేట, నవంబర్ 2 : మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 140 మంది విద్యార్థులకు గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లేట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బదావత్ చంద్రశేఖర్, రిటైర్డ్ హెచ్ఎం వెల్పుల రత్నం, ఉపాధ్యాయులు రవీందర్, రవీందర్‌రెడ్డి, చింతకింది శ్రీనివాస్, సతీష్, తిరుపతిరెడ్డి, శ్రీలత, సుధారాణి పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

## ముల్కనూరులో పోలీసుల కవాతు

భీమదేవరపల్లి, నవంబరు 2: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని ముల్కనూరు, కొత్తకొండ గ్రామాల్లో గురువారం సాయంత్రం బీఎస్ఎఫ్ బలగాలు కవాతు నిర్వహించాయి. వీరితోపాటు ముల్కనూరు, వంగర, ఎల్కతుర్తి ఎస్సైలు నంద్రు సాయిబాబు, నీలోజు వెంకటేశ్వర్లు, రాజుకుమార్, పోలీసులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 2 : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఈ నెల 1 నుంచి 2024 మార్చి 31లోపు సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ (అన్యువెల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్)ను సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మన చంద్రారెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు మొబైల్ టీఎస్ యాప్, లేదా మీ సేవ ద్వారా నేరుగా వెళ్లి తమ జీవన ప్రమాణ పత్రాన్ని సమర్పించవచ్చని చెప్పారు.